జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కోహీర్, మే 27: జహీరాబాద్ పట్టణంలోని 13వ వార్డు బాగారెడ్డిపల్లిలో సోమవారం భారత రాష్ట్ర సమితి కార్యాలయాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండిమోహన్ నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మాణిక్‌రావు రిబ్బన్ కట్ చేసి కార్యకర్తలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా బండి మోహన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్తా, చందు, తులసీదాస్, ప్రభు, శ్రీనివాస్, రాకేశ్, శివప్ప, రాజేందర్, రాజు, సురేశ్, రాజ్‌కుమార్, మనోజ్, సందీప్, రామ్, మధు, విజయ్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతకే 'మై ఆటో ఈజ్ సేఫ్'

ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, మే 27: జిల్లాలో ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పని చేస్తున్నదని, అందుకోసమే మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఎదుట మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, ఆటోల్లో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని వివరిస్తూ ఆటోలకు స్టిక్కర్లు అంటించారు. అంతకు ముందు ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫొటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫొటోను పోలీస్‌స్టేషన్‌కు లేదా షీ టీమ్‌కు పంపించాలన్నారు. వెంటనే పోలీసులు చర్య తీసుకుంటారన్నారు. రాత్రి సమయాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారి దగ్గర అధిక మొత్తం వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని సబ్ డివిజన్ ప్రాంతాల్లో దాదాపు 2 వేలకు పైగా ఆటోలు ఉన్నాయని, నిత్యం నడుస్తున్న ఆటోల వివరాలు పోలీసులు సేకరించారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ్‌రావ్, డీఎస్పీలు సత్తయ్యగౌడ్, రవీందర్ రెడ్డి, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రవణ్, టౌన్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు స్టిక్కర్లు అందజేస్తున్న ఎస్పీ రూపేశ్

మై ఆటో ఈజ్ సేఫ్ స్టిక్కర్‌ను ఫొటో తీసి వివరిస్తున్న ఎస్పీ రూపేశ్

హెచ్ఎంలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కోహీర్, మే 27: విద్యార్థులకు పుస్తకాలను సక్రమంగా పంపిణీ చేయాలని ఎంఈవో బస్వరాజ్ ఆదేశించారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలకు చెందిన పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. మొదటి విడతగా వచ్చిన 30,751 పుస్తకాలను ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల్లో తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్ మీడియంలో చదివే విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు.

వైద్య శిబిరానికి స్పందన

నాగల్‌గిద్ద, మే 27: మండలంలోని కరస్‌గుత్తిలో సోమవారం శ్రీ మహాలక్ష్మి దవాఖాన ఆధ్వర్యంలో విద్య శిబిరం ఏర్పాటు చేశారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామానికి చెందిన పలువురు వైద్య పరీక్షలు చేయించారుకున్నారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డిని దవాఖాన సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోపాన్ పాటిల్, సచిన్, తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా గ్రూప్ -1 పరీక్ష నిర్వహించాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 27: జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో పరీక్ష నిర్వహణపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. జూన్ 9న మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిన ఈ పరీక్ష నిర్వహిస్తున్నారన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాల్లో 9,672 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్వో పద్మజారాణి, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రామచంద్రాపురం, మే 27: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల టీఎస్ మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు ఈనెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాంప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బీపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఇంగ్లిష్ మీడియంలో మొత్తం 160 సీట్లు ఉన్నాయని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎంపిక ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం జరుగుతుందని, బాలికలకు ఉచిత హాస్టల్ వసతి ఉన్నదని వివరించారు.

స్విమ్మింగ్ పూల్‌లో మునిగి వ్యక్తి మృతి

కోహీర్, మే 27: మండలంలోని వెంకటాపూర్ శివారులోని స్విమ్మింగ్ పూల్‌లో మునిగి ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఎస్సై కృష్ణయ్య కథనం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంజూమ్ పాషా(35) సోమవారం సాయంత్రం ఈత కొట్టేందుకు కుంట సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌లో దూకాడు. అతడు మద్యం తాగి ఉండడంతో ఈత కొట్టడం రాక ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ దవాఖానకు తరలించి అతడి భార్య తస్లీమాబేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

రామచంద్రపురం, మే 27: రామచంద్రపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం నిషేధిత గుట్కాను భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ పరిధిలోని కానుకుంట ఏరియాకు చెందిన బాలాజీ కిరాణా జనరల్ స్టోర్‌లో అధిక మొత్తంలో వివిధ రకాల గుట్కా బ్రాండ్లను విక్రయాలు చేపడుతుండగా పోలీసులు తనిఖీ చేసి గుట్కా సంచులను పట్టుకున్నారు. వ్యాపారిని అదుపులోకి తీసుకొని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కల్హేర్, మే 27: బాధిత కుంటుంబ సభ్యులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన జన్ముల ఎంకన్న భార్య మరిణించిన విషయం తెలుసుకొని వెంకన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు జిల్లా కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ్‌సింగ్, ఎంపీటీసీ అంజయ్య సాగర్ పాల్గొన్నారు.

29న మండల సమావేశం

హత్నూర, మే 27: హత్నూర మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 29న ఉంటుందని హత్నూర ఎంపీడీవో శంకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హత్నూర మండల ఎంపీపీ వావిలాల నర్సింహులు అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతోపాటు ఆయాశాఖల అధికారులు తమతమ నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

స్వర్ణ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

అమృత్‌సర్‌లో దర్శనం అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మే 27: పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని సందర్శించారు. పటాన్‌చెరు ఆయనతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. సోమవారం పంజాబ్ రాష్ట్రంలోని స్వర్ణదేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. అమీన్‌పూర్ జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, నాయకులు దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండు, మాణిక్‌ప్రభు, రాజు ఉన్నారు.

తెల్లాపూర్‌లో వీధి కుక్క దాడి

పలువురికి గాయాలు

వీధి కుక్క దాడిలో గాయపడిన చిన్నారి

రామచంద్రాపురం, మే 27: తెల్లాపూర్‌లో వీధి కుక్క స్వైరవిహారం చేస్తుంది. మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10 వార్డుల్లో పలువురిపై దాడికి పాల్పడింది. 24గంటల్లో పదుల సంఖ్యలో పెద్దలు, చిన్నారులపై దాడి చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన వారు దవాఖానకు వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు. కాళ్లు, చేతులు, బుజాలపైన కుక్క దాడి చేసింది. తెల్లాపూర్‌లో వీధి కుక్క కనిపించిన వారిపై దాడి చేస్తుంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి దాడి చేస్తున్న కుక్కను పట్టుకోవడానికి 20మంది సిబ్బందిని రంగంలోకి దింపారు. కుక్కను పట్టుకోవడానికి ప్రయత్నించినా అది చిక్కలేదు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వీధి కుక్కలకు గతంలో వ్యాక్సినేషన్ చేయించామని, మరోసారి వ్యాక్సినేషన్ చేయించేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తామని తెలిపారు. అవసరమైతే పక్కనే ఉన్న జీహెచ్ఎంసీ జోనల్ అధికారుల సహకారం తీసుకుంటామన్నారు. కుక్క దాడిలో గాయపడిన వారిని పరామర్శించి అవసరమైతే మెరుగైన చికిత్స చేయిస్తామని చెప్పారు.

దుర్గామాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

కల్హేర్, మే 27: దుర్గామాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం కల్హేర్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో దుర్గామాత ఆలయ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంతకుముందు మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

పూజల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

విత్తనాల ఎంపికలో జాగ్రత్త

అందోల్: రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ అరుణ

అందోల్, మే 27: రైతులు విత్తనాల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాలు బాగా పడిన తర్వాతనే అధికారుల సూచనల మేరకు విత్తనాలు వేయాలని ఏడీఏ అరుణ, ఏవో విజయరత్న సూచించారు. సోమవారం మండలంలోని కిచ్చనపల్లి, అక్కాన్‌పల్లి, పోతిరెడ్డిపల్లి, మాసాన్‌పల్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి విత్తనాల కొనుగోళ్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీకర్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్, మే 27: రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని మండల వ్యవసాయాధికారి లావణ్య సూచించారు. సోమవారం మండలంలోని డప్పూర్, హద్నూర్, ఖలీల్‌పూర్, చీకుర్తి, బసంతపూర్, శంశోల్లాపూర్, మిర్జాపూర్(ఎన్) గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఈవోలు సాయిలు, షరీఫ్, హీనా, నిఖిత, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

కంగ్టి, మే 27: ఫర్టిలైజర్ దుకాణదారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కంగ్టి వ్యవసాయాధికారి ప్రవీణ్ చారి హెచ్చరించారు. సోమవారం కంగ్టి, తడ్కల్ తదితర గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్, మే 27: రైతులకు నకిలీ పత్తి, ఇతర విత్తనాలను అమ్మితే కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయాధికారి అవినాష్‌వర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కుస్నూర్, ధర్మాపూర్, కర్చల్, సింగితం, ఔరంగనగర్ గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

విత్తన్న కొనుగోళ్లపై అవగాహన

కోహీర్, మే 27: పంటలు సాగు చేసే సమయంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ కోరారు. సోమవారం మండలంలోని సజ్జాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విత్తన కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. దుకాణాల యజమానుల నుంచి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని కోరారు. ఏఈవో మానికవర్మ, కార్యదర్శి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

వట్‌పల్లి, మే 27: విత్తనాలు కోనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో మహేశ్ చౌహన్ అన్నారు. మండలంలోని పాలడుగులో సోమవారం రైతులతో సమావేశమయ్యారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఏఈవో మౌనిక ఉన్నారు.

ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న తండాప్రజలు

ఎడ్లరేగడి తండాలో నీటి ఎద్దడి

కంగ్టి, మే 27: మండల పరిధిలోని ఎడ్లరేగడితండాలో నీటి ఎద్దడి నెలకొనడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు నీటికోసం ప్రైవేటు బోర్లను ఆశ్రయించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. గ్రామంలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లల్లో కూడా నీరు అడుగంటిపోయిందని, పక్షం రోజులుగా మిషన్‌భగీరథ నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నీటి ట్యాంకర్ ద్వారా నీటి ఎద్దడిని తీర్చుకుంటున్నామని, అవి కూడా కుటుంబానికి సరిపడా అందడం లేదన్నారు. అధికారులు సమస్యను గుర్తించి మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

యూనిఫాంలో నాణ్యతా లోపాలుండొద్దు

మనూరు, మే 27: స్కూల్ యూనిఫాం కుట్టులో ఎలాంటి లోటుపాట్లు రాకుండా నాణ్యతతో కుట్టాలని అడిషనల్ డీఆర్డీవో జంగారెడ్డి అన్నారు. సోమవారం మనూరు మండల కేంద్రంలోని ఐకేపీ సమావేశ మందిరంలో మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు యూనిఫాంలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఏపీఎం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డీపీఎం జయశ్రీ, ఏపీఎం వంశీకృష్ణ, సీసీలు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోళ్లు త్వరగా పూర్తిచేయాలి

కల్హేర్, మే 27: జొన్నల కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక చక్రవర్తి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బీబీపేట్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన జొన్నలను త్వరితగతిన తరలించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయికోడ్, మే 27: మండల కేంద్రమైన రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోళ్ల ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి రవికుమార్, డీసీఎంఎస్ సిబ్బంది యాదగిరి ఉన్నారు.

'ఎంపీగా గెలుపు ఖాయం'

గుమ్మడిదల, మే 27: మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని కొత్తపల్లిలో నిర్వహించిన మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల నాయకులతో సమావేశమయ్యారు. నాయకులు పుట్ట నర్సింగ్‌రావు, మూడుచింతల నరేందర్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల వాసు, తుడుం శ్రీనివాస్ తదితరులు ఆయనను శాలువాతో సన్మానించారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

గుమ్మడిదల, మే 27: ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గ్యారల మల్లేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని దోమడుగులో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అంతారం శ్రీశైలం ముదిరాజ్‌ను ఎన్నుకున్నారు.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర్‌రావు

మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వర్‌రావు

కోహీర్, మే 27: అధిక లాభాలు పొందేందుకు పామాయిల్ పంటను సాగు చేయాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వర్‌రావు సూచించారు. సోమవారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామ రైతు వేదికలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి పామాయిల్ మొక్కను పొలంలో నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. పామాయిల్ సాగు చేసేందుకు ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందన్నారు. పంటకు తెగులు సోకే అవకాశం లేదన్నారు. పలు రకాల కూరగాయల నారును విక్రయించే నర్సరీల యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి అనుమతి పొందాలన్నారు. ఈ సందర్భంగా ఏఈవో ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ అనుమతి ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే సోయా, పత్తి, తదితర పప్పు ధాన్యాల విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించండి

తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న చౌటకూర్ గ్రామ దళితులు

చౌటకూర్, మే 27: జాతీయ రహదారి 161 విస్తరణలో భాగంగా మండల కేంద్రమైన చౌటకూర్ గ్రామ దళితులకు సంబంధించి శ్మశానవాటిక స్థలం 4 లేన్ రోడ్డులో గతంలో కలిసిపోయింది. దీంతో తమ కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలకు స్థలంలేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమవారం తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీకాంత్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. ఈ విషయమై తహసీల్దార్ ఈశ్వరి రాణిని వివరణ కోరగా దళితుల శ్మశానవాటిక స్థలం రోడ్డు విస్తర్ణలో పోయిన మాట వాస్తవమేనని, ఇందుకు సంబంధించి ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జూన్4వ తేదీ తర్వాత గ్రామంలో ఎక్కడైనా ప్రభుత్వ స్థలం చూసి కేటాయిస్తామన్నారు. అప్పటివరకు ఎలాంటి ఆందోళన చేయొద్దని కోరారు.

ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

నర్సింహులు(ఫైల్)

కోహీర్, మే 27: ఇద్దరు మైనర్ల పెండ్లి విషయంలో జరిగిన గొడవలో గాయపడిన కుమారుడి తండ్రి నర్సింహులు(45) చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని బడంపేట గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, పోలీసుల కథనం ప్రకారం.. బడంపేట గ్రామానికి చెందిన బేగరి నర్సింహులు కుమారుడు మైనర్. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ముంతట్టి గ్రామానికి చెందిన రాములు తన భార్యాపిల్లలతో బడంపేట వ్యవసాయ క్షేత్రంలో పని చేస్తున్నారు. రాములు కూతురు కూడా మైనర్. ఇద్దరు ప్రేమించుకున్నారు. అతడు మైనర్ కావడంతో పాటు ఇటీవల పదో తరగతి పూర్తి చేసిన మైనర్ బాలికను బీదర్‌లోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వివాహం చేసుకొన్నాడు. దీంతో 9వ తేదీన అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. సంగారెడ్డి జైలుకు తరలించారు. కానీ, అతడి తండ్రి నర్సింహులు 18వ తేదీన తన కొడుకు జైలుకు వెళ్తే ఎవరూ సహాయం చేయలేదంటూ తాగిన మత్తులో గ్రామస్తులను ఇష్టంవచ్చినట్టు తిట్లాడు. ఆగ్రహం చెందిన గ్రామస్తులు నర్సింహులుపై దాడి చేశారు. గాయాలు కావడంతో సంగారెడ్డి దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. దీంతో నర్సింహులు మృతికి కారణమైన బడంపేట గొల్లమల్లేశం, పట్లోళ్ల సందీప్, పట్లోళ్ల రాహుల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు హత్యయత్నం కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హెటిరో పరిశ్రమలో అగ్నిప్రమాదం

గడ్డపోతారం హెటిరో పరిశ్రమలో భారీగా ఎగిసిపడుతున్న మంటలు, నల్లనిపొగ

జిన్నారం, మే 27: గడ్డపోతారం పారిశ్రామిక వాడలో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఈటీపీ సెక్షన్‌లో ప్రమాదం జరగడంతో పొగ ఒక్కసారిగా అంతటా వ్యాపించింది. ఈటీపీ ప్లాంట్ పక్కనే ఉన్న సాల్వెంట్‌లకు మంటలు వ్యాపించడంతో భారీగా ఎగిసిపడ్డాయి. అప్పటికే చేరుకున్న పరిశ్రమ ఫైర్ సేఫ్టీ సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. హెటిరో పరిశ్రమలో ప్రమాదం జరిగినట్లు తెలిసిన వెంటనే చుట్టు పక్కల హెటిరో పరిశ్రమకు ఆనుకొని ఉన్న పరిశ్రమల సిబ్బంది, కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. హెటిరో పరిశ్రమ కార్మికులు అప్రమత్తమై ప్లాంట్ల నుంచి బయటకు వచ్చారు. పోలీసులు కార్మికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించారు. ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం జరిగిందని, ఎవరికి ఎలాంటి ప్రమాదం, ప్రాణనష్టం జరగలేదని పరిశ్రమ ప్రతినిధి రవిబాబు తెలిపారు. జరిగిన ఆస్తినష్టం ఇప్పుడే అంచనా వేయలేమన్నారు.

కనులపండువగా మల్లికార్జునకల్యాణం

స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల, మే 27: మండలంలోని కొత్తపల్లిలో సోమవారం మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వాహకులు కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండాల్లో భక్తులు నడిచి మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు కొత్తపల్లి సంతోశ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ఆంజనేయులు, నిర్వాహకులు ఆలేటి జగన్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకుడు, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు పుట్ట నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ ఎప్పుడు?

మాట్లాడుతున్న ఎంపీపీ చైతన్య

పుల్కల్, మే 27: నూతన రేషన్ కార్డుల మంజూరు ఇంకెప్పుడు చేస్తారని ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చైతన్య